POSTAL REG.NO: VSP-196/2013-2015 RNI - APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక మాస పత్రిక

Email : rcf2011mnm@gmail.com

Beside Latha Hospital, C/o Heaven Way Bible House, Old Gajuwaka ,Visakhapatnam-26, A.P. Cell:9396235152

REAL CHRISTIAN FAMILY Monthly News Paper




Published from VISAKHAPATNAM | సంపుటి : 2 | సంచిక : 8 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2014 సెప్టెంబర్ | పేజీలు : 8 | ₹ : 10/-

## :: ఆనందించిన వేళ :: ఇహలోకములో, పరలోకములో


బేతేల్ సంఘములో నూతనముగా (బాప్తిస్మము) చేర్చబడిన 25 మంది సంఘ బిడ్డలు.

**విశాఖ న్యూస్ లింక్ :**దేవుని మహా కృప ద్వారా ఆయన అధ్భుత ప్రణాళికను బట్టి బేతేల్ ప్రేయర్ మందిర్ సంఘ కాపరి పాస్టర్ జీవన్ ఆధ్వర్యములో 25 మందికి బాప్తిస్మములు ఇవ్వడమైనది. వీరంతా యుగ యుగాలు అగ్ని ఆరని,పురుగు చావని ఆ భయంకరమైన నరకములోనికి వెళ్ళుటకు నిరాకరించి, నిత్యము ఆనందముతో జీవించే పరలోక రాజ్యములోకి చేర్చబడాలనే చక్కని తీర్మానముతో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో దైవజనులు పాస్టర్ జోసఫ్ కె. రంగారావు గారు, పాస్టర్ జీవన్, పాస్టర్ తిమోతి మరియు సంఘ సభ్యుల సమక్షములో బాప్తిస్మ కార్యక్రమము ఘనంగా జరిగింది.

<u>ఆశ్చర్యం</u> : బీచ్ లో బాప్తిస్మము గురించి వివరిస్తున్న సమయములో అప్పటికప్పుడే పశ్చాత్తాప్తులై నలుగురు స్పందించి మారుమనస్సు పొంది దేవుని బిడ్డలుగా మార్చబడ్డారు. సంవత్సరములో మూడు నాలుగు సార్లు బాప్తిస్మములు ఇచ్చుటకు బేతేల్‌కు దేవుడు ఇచ్చిన ఆధిక్యతగా సంఘ సేవకులు పాస్టర్.జీవన్ మరియు సంఘ సభ్యులు భావిస్తున్నారు. సమస్త మహిమ, ఘనత ప్రభావములు ఆయనకే కలుగును గాక!

## ప్రధాని మోదీతో డాక్టర్ పాల్ దినకరన్ భేటీ



**హైదరాబాద్ న్యూస్ లింక్ :** ప్రముఖ క్రైస్తవ ప్రబోధకుడు, కారుణ్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ పాల్ దినకరన్ సెప్టెంబర్ 20న (శనివారం) ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ మేరకు మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్టోబర్‌లో ఆయనను కలిసిన డాక్టర్ పాల్ దినకరన్ గారు మోదీ పాలన దేశమంతా విస్తరించాలని ప్రార్థన చేశారు. తాజా భేటీలో వారిరువురూ పేదల అభ్యున్నతి, సామాజిక రుగ్మతల నివారణల గురించి చర్చించారు.

## విశాఖలో అంతర్జాతీయ నాయకత్వ సదస్సు

**విశాఖ న్యూస్ లింక్ :**విశాఖలో సెప్టెంబర్ 30 – అక్టోబర్ 1, ఉ॥ 9.00 నుండి సా॥ 5.00 గం॥ల వరకు ఇండయన్ పెంతుకోస్తు సంఘం, గొల్లలపాలెం నందు అంతర్జాతీయ నాయకత్వ సదస్సు జరుగనైయుంది. మిగతా ... 3వ పేజిలో

ఈ నెల పుట్టిన రోజు, పెళ్ళిరోజు జరుపుకుంటున్న వారికి

### ఈ నెల వాగ్దానం

"నీవు ఇంకను అడుగునదేమి? అది దయచేయబడును."
- ఎస్తేరు 9:12.

నీవు నమ్మిన యడల దేవుని మహిమ చూతువు... యోహాను 11:40

## జె.సి హోమ్ వారి చిరు ప్రయత్నం

**విశాఖ న్యూస్ లింక్ :** 2009 జూన్ 14 న ప్రారంభించబడిన జీసస్ కంఫర్ట్ హోమ్ అనే అనాధ ఆశ్రమము అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేటికి 20 మంది పేద పిల్లలతో కొనసాగుతుంది. అంతేకాక వృద్ధులకు, వికలాంగులకు, విధవరాండ్రకు ప్రతినెలా ఫెంక్షన్ ఇవ్వడం, ఫుట్ పాత్ పరిచర్య ద్వారా అనేక మంది అనాధలకు ఆహారపంపినీ, రోగులకు పండ్లు పంపిణి వంటి పలు కార్య క్రమాలు జరిగించుటకు ప్రభువు కృపచూపించి యున్నారు.

అయితే ఈ పరిచర్యలన్ని కేవలం దేవునిపై విశ్వాసం ద్వారా మాత్రమే నడిపింపబడుతున్నాయి.

మిగతా ... 5వ పేజిలో

నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరం 6 లో...



**జి. డేవిడ్ గారు**
ఫెయిత్ హోమ్ చర్చ్
ఫౌండర్ & డైరెక్టర్
D.O.B - 1932 D.O.D - 2012

## ఆ భవనం దావీదు రాజుదే !

### పురాతన తవ్వకాల్లో వెల్లడి





**జెరూసలేం న్యూస్ లింక్ :** క్రీ.పూ. 10వ శతాబ్దానికి చెందిన బైబిలు పురాణ పురుషుడు దావీదు రాజు (కింగ్ డేవిడ్) రాజు, పరిపాలన భవనాల అవశేషాలను కనుగొన్నట్లు పురాతత్వ శాస్త్రవేత్తల ప్రకటించారు. ఇవి మూడువేల సంవత్సరాల క్రితం దావీదు పాలనలోని యూదా సామ్రాజ్యానికి చెందిన 'షారాయిమ్' పట్టణంలోనివిగా గుర్తించారు. హిబ్రూ విశ్వవిద్యాలయం, ఇశ్రాయెల్ పురాతత్వ పరిశోధన సంస్థకు చెందిన నిపుణులు జరిపిన తవ్వకాల్లో ఇవి వెలుగుచూశాయి. రాజభవనాన్ని పట్టణం నడిబొడ్డున, ఎత్తయిన ప్రాంతంలో నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ భవంతి దక్షిణ భాగం దాదాపు వెయ్యి చదరపు మీటర్ల మేర విస్తరించి ఉంది. 30 మీటర్ల పొడవైన ప్రహరీ, భారీ ప్రవేశద్వారం

◆◆◆ మిగతా ... 3వ పేజిలో




లోపలి పేజీల్లో...
నీకిది అవసరము 8 లో...
నేనిప్పుడే తెలుసుకొంటిని... మరి నీవు !... 4లో

వచ్చే సంచికలో...
తల్లి మాట వినద్దు ...
వాక్యానుసారముగా




గత మాసం అంతా కాచి కాపాడి మరొక నూతన మాసంలోనికి నడిపించిన దేవ దేవునికి కృతజ్ఞతలు చెల్లించండి.




హాయ్! పిల్లలు బాగున్నారా? బాగున్నాము అనేది మీ సమాధానం.

అయితే ఈ నెల మీతో ముచ్చటించు అంశం **"మీరు ఎలా వర్థిల్లుచున్నారు"**. పిల్లలూ! మరి ఈ అంశమును గూర్చి తెలుసుకోవాలనుకుంటున్నారు?

పిల్లలూ! మీరు మనుష్యుల దయయందును, దేవుని దయయందును, వయస్సునందును, జ్ఞానమందును వర్థిల్లేవారుగా ఉండాలి. ఎందుకంటే అలా వర్థిల్లే వారంటే దేవునికి చాలా ఇష్టము. పాత నిబంధనలో బాలుడైన సమూయేలు, క్రొత్త నిబంధనలో సాక్షాత్తు యేసుక్రీస్తు ప్రభువు. వీరిద్దరు కూడా ఎంతో చక్కగా వర్థిల్లినవారే. మరి వారి గురించి వివరంగా తెలుసుకుందామా!..

**సమూయేలు :** ఈ వ్యక్తి బాల్యము (1 సమూ॥ 2:26) నుంచి కూడా మనుష్యుల దయలోను, దేవుని దయలోను, వయస్సునందును, జ్ఞానమందును వర్థిల్లి ప్రపంచములోనే మొట్టమొదటి రాజును అభిషేకించే ప్రవక్తగా వర్థిల్లాడు. సమూయేలును బట్టి వారి తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు. అలాగే అనేకులు సంతోషించారు.

**యేసుక్రీస్తు :** యేసుక్రీస్తు అయితే పుట్టినప్పటి నుండి మనుష్యుల దయలోను, దేవుని దయలోను, వయస్సునందును, జ్ఞానమందును వర్థిల్లెను. **లూకా 2:52.**

ఈయన సర్వమానవాళి పాపములను మోయగలిగే కృప కలిగి, సర్వమానవాళిని ఆశీర్వదించుటకు, దీవించుటకు, అలాగే పరలోక రాజ్యములో చేర్చుటకు, మార్గదర్శకునిగా వర్థిల్లారు. యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను. **యోహాను 14:6.**

పిల్లలూ! సమూయేలు మరియు యేసుక్రీస్తు వారిని గూర్చి చదివారు కదా. మరి మీరు ఎవరిలాగ ఉండాలనుకుంటున్నారు? నిర్ణయం తీసుకునే అవకాశం మీకే ఇచ్చేస్తున్నాను. ఇక్కడ (టిక్) పెట్టండి.

**యేసుక్రీస్తు** లాగా ☐, **సమూయేలు** లాగా ☐

మీరు అంత గొప్పవాళ్ళు అవ్వాలంటే! ఏమి చెయ్యాలో తెలుసా?
ప్రతిరోజు ప్రార్థించాలి, వాక్యము చదవాలి. దేవుని యందు భయభక్తులు కలిగియుండాలి. మీ స్నేహితులకు సువార్త ప్రకటించాలి. అమ్మ, నాన్న మాటలు వినాలి. అలాగే మంచి క్రమశిక్షణలో ఎదుగుచూ, బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలి. అంతే కాక ప్రతి ఆదివారం తప్పకుండా సండేస్కూల్‌కి వెళ్ళి అనేక విషయాలు నేర్చుకోవాలి, చదువుకోవాలి.

అప్పుడు మీరు కూడా యేసయ్యలాగా, సమూయేలు లాగ వర్థిల్లి గొప్ప వారుగా, ఉన్నతమైన ఆశీర్వాదాలను పొందుకుంటారు. ఆమెన్!

**:: కంఠస్థ వాక్యము ::**
"యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుటవలన మనుష్యులు చెడుతనము నుండి తొలగిపోవుదురు. " - సామె 16:6

- ముద్దులతో మీ అన్నయ్య

0891-2752027
9542786220
నన్ను బలపరచు వానియందే
నేను సమస్తము చేయగలను.
JC HOME PRODUCTS
JC HOME లో అనాధపిల్లల పోషణార్థమై,
అలాగే వృద్ధులు, వికలాంగులు, గ్రుడ్డివారు, లెపర్సి
మరియు అనాధులకు సహాయపడుటకై
యంగ్ రివైవల్స్
ప్రార్థనా పూర్వకముగా తయారు చేసిన వస్తువులు
హోల్‌సేల్ / రిటైల్ గా పొందుకొనుటకు సంప్రదించండి.
✣ వాక్యాల ఫ్రేమ్స్ ✣ లామినేషన్స్ ✣ బైబిల్ కవర్స్,


72 గంటలు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన
యెరూషలేము ప్రేయర్ ఆయిల్.
మా ప్రత్యేకతలు : సువార్త పత్రికలు,
న్యూఇయర్ క్యాలెండర్స్, ప్రామిస్ కార్డ్స్
పాకెట్ క్యాలెండర్స్, వాల్ స్టిక్కర్స్
మీ సంఘ అడ్రస్సు, మీ ఫోటోలతో ప్రింట్ చేయబడును.
వివరములకు :- 0891-2752027, 9542786220.
ఎ.కె.సి. కాలనీ, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,
బేతేల్ స్టూడియో ప్రక్కన, విశాఖ-11.

JESUS COMFORT HOME
JC HOME
Regd. No. 2009/84
జె.సి హోమ్ వారి ఆహ్వానం

(అనాధ ఆశ్రమములోని పిల్లలు)
మా ప్రియమైన జె.సి హోమ్ స్పాన్సర్స్‌కు, అభిమానులకు ప్రభువు పేరట వందనములతో తెలియజేయునది.
గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన ఇస్తే మంచిది.
అవసరతలు : ఐరన్ బాక్స్, బకెట్స్, జగ్గులు, చాపలు,
చార్జింగ్ లైట్స్, బ్యాగ్స్, కలర్ పెన్సిల్స్, కలర్ పెన్స్, కాంపస్ బాక్స్‌స్
లేదా ఇంకే వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల మీదుగా అందించవచ్చు.
నిత్య అవసరములు
రైస్, ఆయిల్, పప్పులు,
కూరగాయలు, చికెన్, స్నాక్స్ మొ॥
S. Nageswara Rao,
AC/No: 3061 2852 471,
S.B.I, B.H.P.V Branch, VSP.
అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, ఎ.కె.సి కాలని, మల్కాపురం.
Malkapuram Police Station Backside, A.K.C.Colony, Malkapuram.
9396235152
8885679094

జె.సి.హోమ్‌కు స్వాగతసుమాంజలి !
మీ కుటుంబములో జరిగే పుట్టిన రోజు, పెళ్ళి రోజు లేదా ఏ శుభ సందర్భములో నైనా
పిల్లలకు టిఫిన్, ఫ్రూట్స్, స్నాక్స్ లేదా ఆ రోజు భోజనం అందించి
వారిని ఆనందింప చేయుటకు స్వాగతసుమాంజలి.

బీదలకిచ్చువానికి లేమి కలుగదు. - సామె 28:27, బీదలను కటాక్షించు వాడు ధన్యుడు -సామె 14:21



# ఎడిటో 'రియల్'

## తన కోపమే తనను చంపేసింది !

**పరిశుద్ధుడైన యేసుక్రీస్తు నామములో వందనములతో వ్రాయునది.** ప్రియ RCF కుటుంబ సభ్యులారా! ఎలా ఉన్నారు?. ఈ మధ్య మన కలయిక కాస్త దూరమైనందులకు చింతిస్తున్నాము. ఇకపై అలా కాక ప్రతి నెలా మనము కలుసుకుందాం (పత్రిక ద్వారా). ఆ కృపలో ప్రభువు నడిపించునట్లు మీ అనుదిన ప్రార్థనలో మానక జ్ఞాపకం చేసుకోగలరనేది నా మనవి.

ప్రియులారా! లోకము తీరు బహు ఘోరముగా ఉంది. ఆ లోకములోనే మనము జీవిస్తున్నాం. అదే లోకములో జీవిస్తున్నప్పటికీ లోకాన్ని మనము అనుసరించకుండా ఉంటే అది మనకెంతో మేలు.

ఉదా:- ఒక తండ్రి ఒక రోజు తన కోరిక నెరవేర్చుకొనుటకు అప్పు చేసి మరి ఒక కారును కొనుక్కున్నాడు. దానిని ఎప్పటికప్పుడు శుభ్రము చేసుకుంటూ భద్రంగా చూసుకుంటున్నాడు. అయితే తనకి ఐదేళ్ళ కుమారుడున్నాడు. ఒక రోజు ఆ కుమారుడు ఒక రాయి తీసుకొని ఆ కారుపై ఏవేవో వ్రాస్తున్నాడు. అంతలో ఆ తండ్రి అది చూసి కారును పాడు చేసేస్తున్నాడు అని పరుగు తీసి ప్రక్కనే ఉన్న ఇనుప రాడ్డుతో కొట్టబోగా, తన కుమారుని చేతి నాలుగు వేళ్ళు తెగిపోయాయి. వెంటనే తనను హాస్పటల్‌కి తీసుకొనివెళ్ళి వైద్యం చేయించాడు. తన కుమారుడు తన తండ్రి వైపు అమాయకంగా చూస్తూ డాడీ! నాకు వేళ్ళు ఎప్పుడు వస్తాయి అని అడిగాడు. దానితో తండ్రి, తట్టుకోలేక ఏడుస్తూ కారు దగ్గరకెళ్ళి, ఆ గీతలే కదా ఇంత ఘోరానికి దారి తీశాయని ఏడుస్తూ, తుడిస్తే పోతాయి కదా అని తుడవసాగాడు. తుడుస్తుండగా దానిపై తన కుమారుడు "నువ్వంటే నాకు ఎంతో ఇష్టం డాడీ" అని వ్రాసాడు. అది చదివిన తండ్రి తల బాదుకుంటూ ఎంతో బాధపడుతు అయ్యో! నా ముద్దుల కొడుకు ప్రేమను అర్థం చేసుకోలేక పోయాను అని మనస్థాపముతో తట్టుకోలేని విపరీతమైన ఉద్వేగానికి గురియై తనకు తానే ఆత్మహత్య చేసుకున్నాడు.

ప్రియ పాఠకా! గమనించగలిగారా. తన క్షణికావేశం తన బిడ్డ వేళ్ళను తీసేసింది. అంతే గాక తన ప్రాణాలను తీసుకునేటట్లు చేసింది. కాబట్టి మీరు కోపిస్టులైతే, క్షణికావేశ పరులైతే, ఈ క్షణమే నీ పద్ధతి మార్చుకో! ఆచితూచి ఆలోచించి నిర్ణయము తీసుకో. లేకపోతే ఎలాంటి నష్టానికి గురౌతావో ఆగి-ఆలోచించు. కాబట్టి "ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను" **1 కొరింథి॥ 11:28.** "కోపము మానుము, ఆగ్రహము విడిచిపెట్టుము" **-కీర్తన 37:8.** "తన కోపమే తన శత్రువు; తన శాంతియే తనకు రక్ష, దయ, చుట్టం. తన సంతోషమే స్వర్గము తన దుఃఖమే నరకము... సుమా!"

జీవన్

# కఠినమైన ఎడిటర్ సాక్ష్యం

జూన్ సంచిక తరువాయి...

### బేతేలుకు స్థలం మంజూరు

ఒకరోజు సాయంత్రం మేమున్న ప్రాంతానికి అప్పటి యమ్.ఎల్.ఎ మళ్ళ విజయ్ ప్రసాద్ వచ్చారు. సంఘమంతా వెళ్ళి ఆయనతో మా అవసరతను తెలియజేసినప్పుడు, ఆయన స్పందించి స్థానిక నాయకులు గుండపు నాగేశ్వరరావు గారికి స్థలమును మంజూరు చేయాలని సెలవియ్యగా ఆయన వెంటనే ఊరి చివర పాడుబడి, చెత్త చెదారములతో నిండియున్న స్థలము దగ్గరకు తీసుకువెళ్ళి ఈ స్థలములో కట్టుకొండి అని చెప్పారు. వెంటనే ప్రభువును స్తుతించి, ముందుగా కృతజ్ఞత కూటం ఏర్పాటు చేసి, తరువాత రోజు మందిరము పనిని ప్రారంభించడం జరిగింది. ఆ స్థలములో వున్న మలమూత్రముల వంటివన్ని శుభ్రపరిచాము.

### ప్రారంభము

మందిరమును నిర్మించుటకు మా దగ్గర ధనం ఏ మాత్రము లేక పోయినప్పటికి విశ్వాసముతో స్థలమును శుభ్రపరచి, పునాదులు తీయడం ప్రారంభించాము.

### అద్భుతము

పునాదులు తీయక ముందే100 బస్తాల సిమెంటును దేవుడు అద్భుతముగా సిద్ధపరిచారు. అదే విధముగా ఆ స్థలమును ఆనుకొనే ప్రక్కనే సుమారు 25 ట్రాక్టర్లు రాయి, 20 ట్రాక్టర్‌ల మట్టిని విశ్వాసులే మోసి ఆ స్థలమును లెవల్ చేసి శుభ్రపరిచారు.

### విశ్వాసుల్లో ప్రోత్సాహం

కష్టముతో కాక ఇష్టముతో వాళ్ళ సామర్థ్యమునకు మించి చెవుల, చేతుల చిన్న చిన్న బంగారము, కాళ్ళ వెండి వస్తువుల వంటివి సమర్పించారు. అలా మెల్లగా కాక చాలా త్వరత్వరగా నిర్మాణమును కొనసాగించుటకు ప్రభువు కృప చూపారు.

### సమస్తమును సమకూర్చారు

ఆ స్థలములో మందిరమును నిర్మించుటకు ఒక ప్రక్క రాయి, మరో ప్రక్క మట్టి, ఇంకో ప్రక్క మోటర్,ఒక ప్రక్క వంట రూమ్ ఇలా దేవుని మహా కృపను బట్టి దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడిన వారికి సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము అను వాక్యం ప్రకారము ప్రభువు సమస్త సామాగ్రిని సమకూర్చారు.

### పనివారుగా - సంఘ బిడ్డలు

మందిర నిర్మాణము చేయుటకు మేస్త్రీలు తప్ప లేబర్ వర్క్ అంతా సంఘబిడ్డలే బాధ్యతగా నిర్మాణములో పాల్గొన్నారు. రాత్రనక పగలనక ,వర్షములోను,ఎండలోను కూడా ఎంతో బాధ్యతగా పరిచర్య సాగించారు. ఇంకా

ఇంకా ఈ చర్చి నిర్మాణములో
ఎన్నెన్నో అద్భుతాలు
ఆశ్చర్యకార్యాలు ....

వచ్చే సంచికలో....

# J.C.Home ను సందర్శించిన వేళ

దేవుని మహా కృపను బట్టి **J.C.Home** లో ఉన్న పిల్లలను తరచూ మీలో కొందరు ఎప్పటికప్పుడు దర్శిస్తున్న విధానమును బట్టి ప్రభువును ఎంతగానో స్తుతిస్తున్నాము.

ఈ మాసములో సందర్శించిన వారు :-

తేది **08/08/2014** న : రెవ. సుజనమ్మ గారు, గాజువాక. వారి బృందముతో వచ్చి పిల్లలకు చక్కని చికెన్ బిర్యాని అందించి వారిని తృప్తిపరచి వారి కొరకు ప్రార్థించి వెళ్ళారు.

**08/08/2014** : అదే రోజు రాత్రి రెవ.జోషఫ్ కె. రవీంద్ర గారు విచ్చేశారు. వారి కుమార్తె చనిపోయిన రోజు సందర్భముగా పిల్లలకు చికెన్ బిర్యాని వారి మనుమరాలితో పాటు తెచ్చి పిల్లలకు అందించారు. పరిచర్య వివరాలు అడిగి ప్రార్థించి, ఆశీర్వదించి వెళ్ళారు.

అలాగే ఇంకొందరు మధ్యలో భోజనం, ఫ్రూట్స్, చాక్లెట్స్ వంటివి అందించి పిల్లలను ఆనందింపజేశారు.

**Konica Minolta** :- బ్రదర్ ఉదయ్ గారు పిల్లలకు స్నాక్స్ నిమిత్తం రూ. 1000/- ఇచ్చి ప్రోత్సహించారు.

# ఆ భవనం దావీదు రాజుదే !

1 వ పేజి తరువాయి...

బయటపడ్డాయి. పశ్చిమాన మధ్యధరా సముద్రం, తూర్పున హెబ్రోను కొండలు, జెరూషలేం పట్టణాలు ఉన్నట్లు పరిశోధకులు వివరించారు. లోహ వస్తువులు, ప్రత్యేక మట్టిపాత్రల తయారీ చేపట్టినట్లు ఆనవాళ్లు లభ్యమయ్యాయి. ఈజిప్టు నుంచి కొన్ని వస్తువులను దిగుమతి చేసుకున్నారనేందుకూ ఆధారాలు లభ్యమైనట్లు వారు వెల్లడించారు. క్రీ.పూ. 1400 సంవత్సరాల్లో ఈ పట్టణం బైజాంటైన్ పాలకుల ఏలుబడిలోకి వెళ్ళినప్పుడు, ఈ రాజభవంతిని ఫామ్‌హౌస్‌గా



వినియోగించి ఉంటారని భావిస్తున్నారు. పరిశోధకులు కనుగొన్న మరో భవనం 15 మీటర్ల పొడవు. 6 మీటర్ల వెడల్పుతో పట్టణానికి ఉత్తర భాగాన ఉంది. దీనిని అప్పటి పరిపాలన భవనంగా భావిస్తున్నారు.

# విశాఖలో అంతర్జాతీయ నాయకత్వ సదస్సు

1 వ పేజి తరువాయి...

ఈ సదస్సులో లక్షాలు : ప్రభావవంతమైన నాయకులే పురోగతికి కారకులు. వారి తప్పులను వెలికితీసి, లక్ష్యాలను నిర్ధేశించి, ప్రేరేపించి, సవాలు చేసి, కార్యసాధనకు ప్రజలను కదిలిస్తారు. అంతర్జాతీయ నాయకత్వ సదస్సు, సంవత్సరానికి ఒకసారి జరిగే ఒక శిక్షణ కార్యక్రమముగా కంటే ఎంతో ఎక్కువగా ప్రపంచ వ్యాప్తంగా నాయకులను పురికొల్పే విషయములో తీవ్రత కలిగిన క్రైస్తవులు ఒక బృహత్తరమైన కార్యక్రమమైంది అని తెలియజేస్తు ఈ సదస్సునకు క్రైస్తవ సేవకులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, సంఘ నాయకులు, డాక్టర్లు, ఇంజినీర్లు, నాయకత్వ లక్షణాలను నేర్చుకోనుద్దేశించిన నాయకులందరికి పిలుపునిచ్చారు. ఈ సదస్సు రెండు దినములు జరుగుతాయని, ఇది మునుపెన్నడూ చూడని రీతిలో గొప్ప నాయకత్వ లక్ష్యాలను నేర్చుకొనుటకు సరియైన వేదిక అని తెలియజేశారు. ఇది The Global Leadership Summit, Visakhapatnam వారు నిర్వహిస్తున్నారు. దీనికి ఆర్గనైజింగ్ చైర్మన్ గా Bishop. K. Jeevan Roy, ఆర్గనైజింగ్ డైరెక్టర్ గా Bishop. E. Sudhakar Rao ఉంటూ ఇంకా విశాఖ ప్రముఖ సేవకులు, నాయకులు ఆయా బాధ్యతలు వహిస్తూ ఈ సదస్సును దిగ్విజయముగా జరిగించుటకు పూనుకున్నారు. పూర్తి వివరాలు తెలుసుకొనుటకు Bishop. E. Sudhakar Rao, 85003 69377 గారిని సంప్రదించండి. కాన్ఫరెన్సు స్పీకర్స్‌గా :- బిల్ హైబల్స్, ఆస్కర్ మురియు, జనరల్ కోలిన్ పోవెల్, డా. హెన్రీ క్లౌడ్, మార్క్ బర్నెట్, జోషఫ్ గ్రెన్నీ, లిజ్ వైజ్‌మ్యాన్, ఆండీ స్టాన్లీ.

:: సద్వినియోగ పరచుకొండి ::

మీ సంఘము ద్వారా నిర్వహిస్తున్న
సభలు గాని, మరే ఇతర
కార్యక్రమాలైనా క్రైస్తవ సమాజానికి
సులువుగా తెలియజేయుటకు
RCF ను ఉపయోగించుకోవచ్చు.

:: గమనిక ::

అనివార్య కారణాల వలన గత నెల పత్రికను అందించలేక పోయాము. అందునుబట్టి చింతిస్తున్నాము. ఇకపై ఆలాగు జరుగ కుండునట్లు దయతో ప్రార్థించగలరు. దయచేసి పత్రిక అభివృద్ధి కొరకు, అలాగే కావలసిన ధనసహాయం కొరకు, మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోగలరని మనవి చేస్తున్నాము. **- ఎడిటర్.**

**నీవు ఆశించేది దైవచిత్తానుసారమైనదైతే - నిశ్చయముగా నీ ఆశ నెరవేరుతుంది.**

# నేనిప్పుడే తెలుసుకొంటిని...

మరి నీవు !...

ఈ భువిపై జీవన యాత్రను కొనసాగిస్తున్న ప్రతి వారు ఇప్పుడైన ఒక్క విషయాన్ని తెలుసుకోవాలి.

ప్రపంచ నలుమూలల్లో ఎక్కడ చూసినా, ఎవరిని కదిపినా ప్రతి వారిలోనూ ఏదో ఒక సమస్య, బాధ, వేదన, దుఃఖం, అప్పుల సమస్య, ఆర్థిక ఇబ్బందులు, ఇంకా ఎన్నో చెప్పుకోలేని భయంకరమైన సమస్యలతో బాధపడుచూ, ఇక నా జీవితమింతేనా?, నా బ్రతుకు మారదా?, నా బ్రతుకుకు చావే శరణ్యమా? అనుకొని నిరాశతో కృంగిపోతూ, నలిగిపోతున్న నా ప్రియ కుటుంబమా! మీతోనే ప్రభువు మాట్లాడుచున్నాడు.

ప్రియ దేవుని బిడ్డా నీవు ఏ రకమైన సమస్యతో సతమతమవుతున్నా గాని నీవు ఒక సంగతి తెలుసుకోవాలి.

పరిశుద్ధ గ్రంథములో ఒక నీతిమంతుడు ఉన్నాడు. అతడు కూడా మీలాగే ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొన్నాడు. తనకున్న ఆస్తి అంతా పోయింది. తనకున్న పశువులు, గొఱ్ఱెలు, గుర్రాలు, పంటలు ఇలా సమస్తమును అప్పటికి అప్పుడే నష్టపోయాడు. తన బిడ్డలందరు కూడా చనిపోయారు. స్నేహితులంతా అసహ్యించుకొన్నారు. బంధువులు తూలనాడారు. ఆఖరికి నూరేళ్ళు నీతోనే జీవిస్తాను, అది కష్టమైనా, బాధయైనా, శ్రమయైనా, వేదనయైనా అన్ని పరిస్థితులలో నీతోనే ఉంటాను అని ప్రమాణము చేసిన భార్య కూడా చీదరించుకొని, అతనితో నీ దేవునిని దూషించి చచ్చిపొమ్మని సులువైన సలహాతో అతనికి దేవునిపై నున్న నిరీక్షణ పై నీళ్ళు చల్లింది.

అయితే ఈ భయానికమైన కడు కఠినమైన సమస్యలన్నిటిని ఓర్చుకోలేని ఆ నీతిమంతుడు దేవునిని ప్రశ్నించి "నేను నా తల్లి గర్భం నుంచి రాకపోయుంటే మేలుకరముగా ఉండేది" అన్నట్లుగా దేవునిని నిలదీసిన పలు సంధర్భాలు ఉన్నాయి.

ఈ పరిస్థితులన్నిటిని చవిచూసి అనభవించిన తరువాత, "నీవు సమస్త క్రియలను చేయగలవనియు, నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడే తెలుసుకొంటిని. **యోబు 42:12**

ప్రియ కుటుంబమా! జనాంగమా! ఆ భక్తుడు ఎవరో గ్రహించారా; ఆయనేనండి మన యోబు గారు. ఇప్పటి వరకు యోబు అనే తెలుసుకోలేని స్థితిలోనే ఉండి మరింత బాధపడుచున్నారా?

ఇప్పుడైనా నీతో దేవుడు సమస్త క్రియలను చేయగలడు. ఎంతటి గడ్డు పరిస్థితియైనా గాని మార్చగల సమర్ధుడని తెలుసుకొని ఆయనపై విశ్వాసముంచి, ముందుకు సాగిపొండి. నీ దేవుడు తప్పక నీ జీవితములో మహత్తర కార్యములను జరిగించి నీవున్న స్థితిలోనుండి విడిపించి నిన్ను గొప్ప చేసి అనేకులకు ఆశీర్వాదకరముగా, ముందు నీవు పోగొట్టుకొనిన దానికి రెండంతల ఆశీర్వాదకరమును యెహోవా యోబును మొదట ఆశీర్వదించినదాని కంటే మరి అధికముగా ఆశీర్వదించును ఆ "యోబు"లా! ఆమెన్!.



ఈ పత్రిక అందని వారు, కావలసిన వారు మీ అడ్రస్‌ను
ఈ నెంబరుకు యస్.యం.యస్ చేయండి అలాగే ఈ పత్రికను
రెన్యువల్ చేయించుకోగలరు. 9396235152



## లిటిల్ నాలెడ్జ్

ఫర్ కిడ్స్

### ఆదికాండం

1. కయీను,హేబేలు యొక్క తండ్రి పేరేమిటి?
2. కయీను ఏ పని చేసేవాడు?
3. హేబేలు ఏ పని చేసేవాడు?
4. కయీను దేవునికి అర్పణగా ఏమి అర్పించెను?
5. హేబేలు దేవునికి అర్పణగా ఏమి అర్పించెను?
6. దేవుడు ఎవరి అర్పణను అంగీకరించెను?
7. కయీను, హేబేలు పై కోపంతో ఏమి చేశాడు?
8. దేవుడు కయీనును ఏమని శపించెను?
9. కయీను యెహోవా సన్నిధి నుండి బయలు దేరి ఎటు వెళ్ళెను.
10. కయీను కుమారుని పేరేమిటి?

**గత సంచిక జవాబులు:**

| | | |
|---|---|---|
| 1. | తెరహు | ఆది11:26 |
| 2. | లోతును | ఆది 13:1 |
| 3. | విగ్రహములను అమ్మెడివాడు | |
| 4. | ఇస్మాయేలు | ఆది16:11 |
| 5. | 99 యేండ్లు | ఆది17:1 |
| 6. | ఇస్సాకు | ఆది17:19 |
| 7. | నూట డెబ్బదియైదు సం॥లు | ఆది 25:7 |
| 8. | మోరియా దేశములో నీతో చెప్పు పర్వతం | ఆది 22:2 |
| 9. | మూడుదినాలు | ఆది 22:4 |
| 10. | యెహోవా యీరే | ఆది 22:14 |

**గమనిక:** తల్లిదండ్రులారా! మీ పిల్లలకు జ్ఞానము అందించండి.

**వరుసగా 12మంది అపోస్తులుల చరిత్ర ! చదివి తెలుసుకొండి**

# పరిశుద్ధ . జెబదయి కుమారుడైన యెహాను




యెసుబియస్ అను చరిత్రకారుడు పత్మాసు ద్వీపమును గూర్చి వ్రాసాడు. ఈ ద్వీపము టర్కీలోని నేరస్థులను ఉంచే ఏకాంత ద్వీపము. యెూహానుకు దేశ బహిష్కరణ విధించబడిన తరువాత ఆయనను పత్మసు ద్వీపానికి పంపారు. పత్మాసు ద్వీపములో ఒక గుహలో యోహానును బంధించారు. ఈ గుహలోనే యోహాను ప్రకటన గ్రంధమును వ్రాసాడు. ప్రకటన గ్రంధము ఒక గ్రంథ రాజము. యోహాను తరువాత ఆ ద్వీపములో గుహపై ఒక ఆశ్రమమును 17 వ శతాబ్ధములో కట్టారు. ఈ గుహకు ప్రకటన గ్రంథ రచయిత గుహ అని పేరు. గుహలో యెూహాను ఉన్నట్లు చరిత్రలో అనేక వైన ఆధారాలున్నాయి. ఆ గుహలో యెూహాను పండుకొనటానికి రాతిని అమర్చారు. ఈ గుహ పై కప్పుకు మూడు రంధ్రాలు ఉన్నాయి. ఆయన పండుకొని తన చేతిని పెట్టుకొనటానికి ఒక స్థలముంది. ఆ చేతికి అందుబాటులో ప్రకటన గ్రంధ్రము రాసిన తోలు కాయితము ఉంది. ఈ గుహ అంత పెద్దది కాదు. పైనున్న కన్నముల ద్వారా వెలుగు మందముగా వస్తుంది. అనుదిన ధ్యానము యోహాను ఈ గుహలోనే చేసుకున్నాడు. ఇది ప్రార్ధనకు, ఆరాదనకు, స్తుతికి ,ధ్యానమునకు అనుకూలముగా ఉంది. ఇది యోహానుకు ప్రభువు ఏర్పరచిన పరిశుద్ధ నివానము. పరలోక ముఖద్వారము.గుహపై నున్న ఆ రంధ్రముల ద్వారా దేవుని స్వరము బూరధ్వని వలె విన్పించింది. దానిని ఆలకించి ఆయన ప్రకటన గ్రంథమును రచించాడు.

యోహానుకు, ప్రొకొరోస్ అనే మరియొక శిష్యుడు వున్నాడు. ఇతడు "ట్రావెల్స్ అండ్ మిరకల్స్ ఆఫ్ సెయింట్ జాన్ ది థియోలాజియన్" అనే పుస్తకము వ్రాసాడు. ఇందులో యోహానును గూర్చిన వివరాలు వున్నాయి. దీనిలో పత్మాసు ద్వీపము, దానిచుట్టూ గల ఇతర ద్వీపములన్నిటి వివరములున్నాయి. ప్రోకొరొన్ మరణము తరువాత 11వ శతాబ్దము తరువాతే పత్మాసు ద్వీపము యాత్రిక స్థలముగా మారింది. ఆ తరవాత ఇస్లాము కలములో ఈ ద్వీపమునకు యాత్రలు నిషేధించబడ్డాయి. యెసుబియసు రచన ప్రకారము యోహాను పత్మాసు ద్వీపమునుండి విడుదల చేయబడి యూపెసస్ ప్రాంతమునకు వచ్చాడు. యెసుబియస్ తన రచనలో యోహానును గూర్చి ఒక కథనమును వ్రాసెను.

క్రూరుడైన డొమిషియను మరణము తరువాత యోహాను పత్మసు నుండి విడుదల పొంది యూపెసస్ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆయన యోహానని ఇద్దరు జనులు నిర్ధారించారు. వారు ఇరేనియస్ క్లైమెంటు ఆఫ్ అలెగ్జాండ్రియా, క్లైమెంట్ వ్రాసిన "వాట్ రిచ్ మాడ్ బిసేల్డ్"లో యోహాను యూపెసస్ ప్రాంతానికి వచ్చి అనేక ప్రాంతాలలో పరిచర్య చేసి అన్యజనుల ప్రాంతాలలో కూడా పరిచర్య చేసి కొన్ని ప్రాంతాలలో బిషప్పులను నియమించి మరికొన్ని ప్రాంతాలలో దేవాలయములను ప్రతిష్ఠించి, మరికొన్ని ప్రదేశములలో దైవ సేవకులను నియమించినట్లుంది.

ఒక సారి తాను నియమించిన బిషప్పుతో తన పరిచర్యను గూర్చి మాట్లాడుతూ ఆ బిషప్పు దగ్గర నిల్చొనియున్న ఒక యవ్వనుని చూచాడు. ఆ యవ్వనుడు మంచి శరీర సౌష్టవము గల అందగాడు. యోహాను బిషప్పు వైపు తిరిగి,ఆ యవ్వనుని పిలిచి "ఓ బిషప్పు, ఈ యవ్వనుని ప్రభువు సన్నిధిలో పెంచు" మని ప్రేరేపణతో బిషప్పుకు అప్పగించాడు.

యోహాను చెప్పిన విధముగానే ఆ బిషప్పు ఆ యవ్వనుని దేవాలయమునకు తెచ్చి చదువు,పాలన,పోషణ,దైవిక కట్టుబాట్లు అన్ని నేర్పి అతనికి బాప్తిస్మమును ఇచ్చి దేవాలయములో ఉంచాడు. బాప్తిస్మమిచ్చిన తరువాత ఆ యవ్వనునికి కొంత స్వేచ్ఛనిచ్చాడు.

అక్కడ చెడు ప్రవర్తన గల కొందరితో కాల క్రమేపి యవ్వనునికి సహవాసము కలిగి చెడుతనమును అలవాటుచేసుకొని, చివరకు సంకెళ్ళు లేని గుర్రము లాగ దారితప్పి మృగములాగ తయారయ్యాడు. దేవుని రక్షణ మార్గమును విడచి గొప్ప నేరస్థునిగా మారాడు. చివరకు బందిపోటు దొంగగా తయారయ్యాడు. ఆఖరికి బందిపోటు నాయకునిగా అయ్యాడు.

యెహాను పరిచర్య చేస్తు ఒక సారి ఈ యవ్వనస్థుని అప్పగించిన బిషప్పు దగ్గరకు వచ్చి " ఓ బిషప్పు నేను నీకు ప్రభువులో అప్పగించిన ఆ యవ్వనుని ఆత్మను నాకు అప్పగించమని " కోరాడు. అందుకు ఆ బిషప్పు మూలుగుతూ అతడు ఒక దొంగగా మారి కొండ ప్రాంతములో దొంగల గుంపులో నివసిస్తున్నాడని చెప్పాడు. యోహాను ఆ మాట విని తనపై వస్త్రమును చింపుకుని, అంగలార్చుచూ నాకు ఒక అశ్వమును సిద్దపరచి ఒక మార్గదర్శిని ఏర్పాటు చేయమని ఆ బిషప్పును కోరాడు. ఆ బిషప్పు ఏర్పాటుచేసిన తరువాత యోహాను ఆ యవ్వనుని వెదుక్కుంటూ "సీను" ప్రాంతానికి చేరాడు. అదే సమయంలో చెరసాల నుండి బందిపోటు దొంగలను పహారా కాస్తూ చెరసాల నుండి ఆ దొంగలను తీసుకెళ్ళటం యోహాను గమనించాడు.

యోహాను ఆ పహారా అధికారితో "అయ్యా ఈ దొంగల నాయకుని దగ్గరకు నన్ను నడిపించుమని అడిగాడు. ఆ అధికారి యోహానును తీసుకెళ్లాడు. యోహాను దగ్గరకు వచ్చి బందిపోటు దుస్తులలో ఆయుధములను ధరించిన ఆ యవ్వనుడు నిలుచున్నాడు.ఆ యవ్వనుడు యోహానును ఎదుర్కొనలేక పారిపోటానికి ప్రయత్నము చేశాడు. యోహాను అది గమనించి ఆవేదనతో " ఓ నా కుమారుడా! వృద్ధాప్యములో ఉన్న తండ్రిని విడిచి వెళ్లకుము, కనికరము చూపుము. రమ్ము నా యొద్దకు రమ్ము" అని బిగ్గరగా అరిచాడు.ప్రభువు నీ కొరకు నన్ను పంపించాడు అని బ్రతిమలాడాడు. ఆ బందిపోటు యవ్వనుడు నేల చూపులు చూస్తూ అతనిని వదిలి పారిపోలేక నిలబడ్డాడు. నెమ్మదిగా తన పై నున్న ఆయుధములను తీసివేసి, వణుకుచూ, బిగ్గరగా ఏడ్చుచూ, అపోస్తలుని సమీపించి ఆలింగనము చేసుకొని కన్నీరు కార్చి ఏడ్చి ఏడ్చి ఆ కన్నీటితో మరోసారి బాప్తిస్మము పొందాడా అన్నంతగా మారిపోయి, పశ్చాత్తాపపడి, తిరిగి యోహానుతో దేవాలయమునకు వచ్చాడు. మరలా అపోస్తలుని ద్వారా ఆత్మను పొంది ప్రభువు సేవలో అంకితమయ్యాడు. ఇది ఒక బలమైన సాక్ష్యంగా యోహాను జీవితానుభవములో వ్రాయబడింది.

ఇంకా ఉంది !!

# 'యూ' త్ ఫైర్ YOUTH FIRE

## బలవంతుడవే...
కానీ!...

దేవుడు ఇతగాడిని ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో ఇశ్రాయేలు ప్రజలను ఫిలిష్తీయుల చేతుల నుండి విడిపించుటకు ఒక గొడ్రాలైన స్త్రీని ఎన్నుకని ఆమెకు దేవుని దూత ప్రత్యక్షతను అనుగ్రహించి నీకు కుమారుడు అనుగ్రహించ బడతాడని తెలియజేసి, అలాగే ఆ కుమారుడను ఏలాగున పెంచవలయునో కూడా తెలియజేయ బడింది. ఆ ప్రకారమే బిడ్డ జన్మించాడు. ఆ తల్లి దండ్రులు దేవుని దూత చెప్పిన ప్రకారమే పెంచడం ప్రారంభించారు. తల్లిదండ్రుల ఆధీనంలో ఉన్నంత కాలము చాలా జాగ్రత్తగానే ఉన్నాడు. తనకు వయస్సు వచ్చి తనకు తాను స్వేచ్చను పొందుకున్నాకే ప్రారంభమైంది పతనం.

<u>పతనారంభం:</u> దైవ ప్రత్యక్షతను, దైవ ప్రణాళికను మరచి వయస్సు వచ్చింది కదా అని శరీరేచ్చ తీర్చు కొనుటకు బరి తెగించాడు. తిమ్నాతు అనే ప్రాంతమునకు వెళ్లినప్పుడు అచ్చట ఒక స్త్రీని చూచి మోహించి, ఆమెను బహుగా ఇష్టపడిన వాడై ఏమాత్రం ఆలస్యం చేయకూడదనే కామాతురత కలిగినవాడై తల్లిదండ్రుల యొద్దకు వచ్చి, వారితో నేను ఒకామెను ప్రేమిస్తున్నాను. ఆమెను తెచ్చి పెండ్లి చేస్తారా, చస్తారా అని పట్టు బట్టి భీష్మించాడు. **- న్యాయా 13:1.**

దానితో తల్లిదండ్రులకు లేక లేక పుట్టిన ఏకైక పుత్రుడు కదా అలాచేయకపోతే ఏమైపోతాడో అని కంగారు పడి, వివాహం జరిగించినారు. తరువాత చాలా సంగతులు జరుగగా సమ్సోను గాజాకు వెళ్ళి వేశ్య నొకతెను చూచి ఆమె యొద్ద చేరెను. **- న్యాయా॥ 16:1,2.** అక్కడికి వచ్చెనని గాజా వారికి తెలిసినప్పుడు వారు మాటు పెట్టి రేపు తెల్లవారిన తరువాత అతని చంపుదమనుకొని పట్టణపు ద్వారమునొద్ద ఆ రాత్రి అంతయు పొంచియుండిరి.

ఈలాగున సమ్సోనును చంపుటకు పలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు గాని చంపలేకపోతున్నారు. అతడు మాత్రము దేవుని ప్రణాళికను, చిత్తమును మరచి ఏ వేశ్య సాంగత్యానికి లోబడిపోయాడు. **- న్యాయాధి 16:4**. పిమ్మట అతడు దెలీలా అను స్త్రీని మోహింపగా! ఫిలిష్తీయులు ఆమెతో – నీవు అతని లాలన చేసి అతని గొప్ప బలము దేనిలో నున్నదో, మేమేలాగు అతని గెలవవచ్చునో తెలిసికొనుము. మేము అతని బంధించి అతని గర్వము అణపుదువు. అప్పుడు మాలో ప్రతివాడును వెయ్యిన్నేరు వెండి నాణెములను నీకిచ్చెదమని చెప్పిరి. ఒప్పందం కుదిరాక దెలీలా అతనిని అప్పగించుటకు ప్రయత్నము చేయగా అతడు లేని వన్ని చెప్పి తప్పించుకోజూశాడు.

ఆఖరికి ఆమె అనుదినము మాటల చేత అతని భాదించి తొందరపెట్టుచున్నందున అతడు ప్రాణము విసిగి చావగోరెను. అప్పుడతడు – నేను తల్లి గర్భమునుండి పుట్టినది మొదలుకొని దేవునికి నాజీరు చేయబడినవాడనైయున్నాను. నా తల మీదికి మంగలికత్తి రాలేదు, నాకు క్షౌరముచేసిన యెడల నా బలము నాలో నుండి తొలగిపోయి ఇతర మనుష్యుల వలె అవుదునని ఆమెతో అనెను.



వెంటనే వారిని రప్పించి ఆమె తన తొడమీద అతని నిద్రబుచ్చి, ఒక మనుష్యుని పిలిపించి వానిచేత అతని తలమీది యేడు జడలను క్షౌరము చేయించి అతని బాధించుటకు మొదలు పెట్టెను. అప్పుడు అతనిలోనుండి బలము తొలగిపోయెను. ఆమె – సమ్సోను, ఫిలిష్తీయులు నీ మీద పడుచున్నారనగా అతడు మేలుకొని – యెప్పటివలె విరజిమ్ము కొందుననుకొనెను. అయితే యెహోవా తనను ఎడబాసెనని అతనికి తెలియలేదు. **- న్యాయా॥ 17:18-21** అప్పుడు ఫిలిష్తీయులు అతని పట్టుకొని అతని కన్నులను ఊడదీసి సంకెళ్ళ చేత అతని బంధించిరి.

అతడు బంధీగృహములో తిరగలి విసరువాడాయెను. అయితే అతడు క్షౌరము చేయబడిన తరువాత అతని తలవెండ్రుకలు తిరిగి మొలుచుటకు మొదలు పెట్టెను.

అప్పుడు పశ్చాత్తాపముతో యెహోవా ప్రభువా దయచేసి నన్ను జ్ఞాపకము చేసి కొనుము. దేవా దయచేసి యీసారి మాత్రమే నన్ను బలపరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకొననిమ్మని యెహోవాకు మొఱ్ఱపెట్టెను. మరణ కాలమున అతడు చంపిన వారి శవముల లెక్క జీవితకాలమందు అతడు చంపిన లెక్క కంటే ఎక్కువాయెను. **- న్యాయాధి 17:28-30.**

ప్రియ యువతా! ప్రేమ మత్తులో పడి దేవుని పిలుపు, దర్శనం, దేవుని ప్రణాళికను మరచి పతనానికి గురౌవుతున్నావా? లేదా యోసేపు వలె దేవునికి భయపడి దేవుని చిత్తానికి లోబడి దైవాశీర్వాదము పొందుకుంటున్నావా? ఆలోచించు. అవసరమైతే నీ పద్ధతి మార్చుకొనుటకు ప్రయత్నించు, ఆపై సమృద్ధిగా ఫలించు, ఆశీర్వదించబడు.

**యౌవ్వనుడా, నీ బలం చాలా గొప్పది. అయితే దాన్ని దేవుని కొరకు ఉపయోగిస్తున్నావా? లేక సాతానుకు లేదా నీ స్వచిత్తానికి వాడుచున్నావా?**

◆ ◆ ◆

## జె.సి హోమ్ వారి చిరు ప్రయత్నం

1 వ పేజి తరువాయి...

ఈ పరిచర్యను మరింత ముందుకు నడిపించుటకు ఇంకా అవసరతలో నున్న అనేకులకు సహాయ, సహకారాలు అందించుటకు చేయుచున్న ప్రయత్నమే ఈ చిరు ప్రయత్నం.

దీనికి బేతేలు ప్రేయర్ మందిర్ సంఘములో ఉన్న యూత్ "యంగ్ రివైవల్స్" యొక్క ఆలోచనలో నుండి పుట్టుకువచ్చిన ఒక అద్భుత ఆలోచన.

అది J.C. హోమ్‌లో పిల్లల పోషణకు, విద్యకు, వృద్ధులకు, విధవరాండ్రకు, గ్రుడ్డివారికి, వికలాంగులకు, ఇంకా ఫుట్‌పాత్‌పై పడియున్న అనాధలకు సహాయ సహకారాలందించుటకు, అలాగే చర్చికి కావల్సిన సౌండ్ సిస్టమ్,మ్యూజిక్ సిస్టమ్, మ్యాట్స్ వంటి సంఘ అవసరాలను కష్టపడి సంపాదించాలనే ఒక చక్కని ప్రణాళిక సిద్ధము చేసి, కష్టపడడానికి ఇష్టపడ్డారు. అది ఏమనగా క్రైస్తవులకు ఎప్పుడూ అవసరమైన వస్తువులను అనగా సువార్త పత్రికలు, బైబిల్ కవర్స్, వాక్యాల ఫ్రేమ్స్, లామినేషన్ బోర్డ్సు వంటివి స్వయంగా తయారు చేయుచున్నారు. దయతో "యంగ్ రివైవల్స్" ప్రయత్నానికి మీ ప్రార్ధనా సహకారాన్ని, ప్రోత్యాహాన్ని అందిచాలని కోరుతున్నారు.

◆ ◆ ◆

**గమనిక :–** మీ సంఘాలకు, అలాగే మీకు అవసరమైన
చిన్న ఐటమ్స్ మొదలుకొని పెద్ద ఐటమ్స్ వరకు ఎన్నైనా అందించుటకు,
72 గం॥లు సంఘమంతా ఉపవాసముతో ప్రార్థించిన రివైవల్
యెరూషలేము ప్రేయర్ ఆయిల్ సిద్ధముగా ఉన్నవి.
**వివరములకు : 9542786220**

## విజయ్‌కుమార్ ర్యాలి కొరకు ప్రార్థించండి

పాస్టర్ విజయకుమార్ ర్యాలి అకస్మాత్తుగా క్రిందపడిపోవడంతో క్రింద భాగము ఫ్రాక్చర్ అయింది. దానితో హాస్పటల్‌ను ఆశ్రయించారు. తాత్కాలిక వైద్యముగా స్టీలు రాడ్డులు అమర్చారు. స్పీక్ కమిటీ వర్గమంతా వెళ్ళి పరామర్శించి, ప్రార్ధించి, కొంత ఆర్థిక సహాయమందించి, ఓదార్చి, ప్రార్థించారు. అవకాశమున్న వారు దర్శించండి లేదా మీ ప్రార్థనలో త్వరగా కోలుకొనునట్లు మానక జ్ఞాపకము చేసుకోగలరని, అలాగే ప్రార్థనాపరులకు తెల్పువలెనని RCF ప్రతినిధి Joseph K. Ranga Rao గారు ఎడిటర్‌కు తెలియజేశారు.

◆ ◆ ◆

## బైబిల్ బ్రెయిన్



### ఇశ్రాయేలు నుండి వివిధ ప్రదేశముల దూరము

:: ఇశ్రాయేలు లోపటి ప్రదేశాలు ::

| | | |
|---|---|---|
| 1. | హెబ్రోను | - 23 మైళ్లు |
| 2. | బెయేర్షెబా | - 54 " |
| 3. | ఎమ్మాయు | - 8 " |
| 4. | యొప్పే | - 38 " |
| 5. | కైసరయ | - 64 " |
| 6. | షోమ్రోను | - 40 " |
| 7. | నజరేతు | - 88 " |
| 8. | కపెర్నహూము | - 94 " |
| 9. | యెరికో | - 2 " |
| 10. | బేతని | - 2 " |
| 11. | బేత్లేహేము | - 6 " |

ఇశ్రాయేలు వెలుపటి ప్రదేశాలు

| | | |
|---|---|---|
| 1. | న్యూయార్క్ | - 5,600 మైళ్లు |
| 2. | చికాగో | - 6,299 " |
| 3. | రోము | - 1,400 " |
| 4. | లండన్ | - 2,100 " |
| 5. | జెనీవా | - 1,700 " |
| 6. | ఆట్టవా | - 5,400 " |
| 7. | బూనస్ ఎర్స్ | - 2,500 " |
| 8. | కైరో | - 260 " |
| 9. | ముంబయి | - 2,500 " |
| 10. | టోక్యో | - 5,600 " |

నా(దేవుని) మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థములు భుజించుడి - యెషయా 55:2
అల్ఫా ఓమెగా
కేటరింగ్ & కుకింగ్
అతి తక్కువ ధరకు కేటరింగ్ చేయబడును
ప్రొ॥. ఎఫ్రాయిమ్ సెల్: 9704569906
డో.నెం: 23-8 27, సింహగిరి కాలని,గాజువాక -26

స్వేచ్ఛ నిన్ను చెరిపేస్తుంది సమ్సోనులా – దైవభయం జయాన్నిస్తుంది యోసేపులా

# నీతిమంతుడైన డేవిడ్ గారిని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరం



**జి. డేవిడ్ గారు**
ఫెయిత్ హోమ్ చర్చ్
ఫౌండర్ & డైరెక్టర్
D.O.B - 1932 D.O.D - 2012

గత సంచిక తరువాయి

వారి ఇంటికి కొనిన కిటికీలను తీసుకొని వచ్చి మా ఇంటికి పెట్టి తన స్వంత గృహము వలె భావించి ఆ ఇంటిని పూర్తి చేసి నాకు అప్పగించినారు. ఆ విధముగా దేవుడు స్లాబు వేయుటకు సహాయము చేసినారు.అదే సమయములో నా ద్వారా ప్రార్థనా మేలు పొందిన బ్రదర్ వెంకటరావు (డేవిడ్) 10 రోజులు సెలవు పెట్టి నూతనముగా కట్టిన గృహమునకు వారే స్వయముగా వైరింగ్ చేసినారు. ఈ విధముగా దేవుడు నా జీవితములో ఒక్కొక్క మేలు చేయుచు ముందుకు నడిపించినారు.

దేవుడు తన సేవను ఈ విధముగా కొనసాగించినారు . ఇప్పుడు ఆరాధన చేసుకుంటున్న షెడ్డు చెదలు పట్టి పాడవడము వలన మరలా మేము ఇబ్బంది పడినాము .వేరే సహాయము మాకు ఎక్కడ నుండి లేదు గనుక ప్రతి విషయము దేవుని మీదనే ఆధారపడవలసి వచ్చేది. ఇన్ని విషయములలో సహాయము చేసిన దేవుడు దీనికి కూడా సహాయము చేస్తారని మరలా దేవుని సన్నిధిలో సంఘపరముగాను వ్యక్తి గతముగాను కూడా ప్రార్థించినాము. ప్రార్థన ఆలకించిన దేవుడు అనేకులను ప్రేరేపించినందున అనేక మంది ధనమును ఇచ్చుటకు ముందుకు వచ్చిరి. బ్రదర్ సత్యనారాయణ గారికి ఈ పనిని అప్పగించినాను. మందిరమును కట్టుటకు పర్మిషన్ కొరకు కొన్ని ఆటంకములు కలిగినవి అయినను దేవుడు మాకు సహాయము చేసినాడు. ఆలయమును నిర్మించుటకు ప్రారంభముచేసి ధనము వున్నంత వరకు పని చేయడము ధనము అయిపోయిన తరువాత మరలా దేవుని సన్నిధిలో ప్రార్థించేవారము. మరలా దేవుడు ధనమును ఎవరొక్కరి ద్వారా ఇచ్చినప్పుడు మరలా పని ప్రారంభించేవారము. ఈ విధముగా రెండు సంవత్సరములు గడిచినవి ఈ మందిరము యొక్క పొడవు 60 అడుగులు, వెడల్పు 30 అడుగులు గల మందిరమును పూర్తి చేయుటకు దేవుడు సహాయము చేసినాడు. దీనిని 1992 జనవరి 31 వ తేదిన ఆలయ ప్రతిష్ట చేసినాము. ఇన్ని సంవత్సరములుషెడ్డులో ఆరాధించిన మేము పక్కా భవనము కట్టి అందులో ఆరాధించుకొనుట ప్రారంభించినాము. ఇంత పెద్ద సంఘమును కట్టుటకు మేము ఎవరి దగ్గరికి వెళ్ళి డొనేషన్ అడుగలేదు కాని సంఘములో వున్న విశ్వాసులు వారే ముందుకు వచ్చి ధనమును ఇచ్చి ఆలయము కట్టుటకు సహకరించిరి సమస్తమును విడిచిపెట్టి దేవుని కొరకు బయలుదేరిన సిగ్గుపరచకుండా **మత్తయి 17:27-29**, ఈ వాగ్దానమును నా పట్ల నెరవేర్చినారు.

దేవుని కృపను బట్టి యౌవ్వన ప్రాయములోనే నన్ను నా భార్యను తన సేవార్థమై ప్రభువు ప్రతిష్టించుకొని పరిశుద్ధాత్మ అభిషేకముతో మమ్ములను పవిత్రలునుగా ప్రత్యేకించుకొనిన కృపామయునికి కోట్ల కొలది కృతజ్ఞతా స్తుతులు చెల్లించుకొనుచున్నాము. ఇహలోక మాలిన్యము అంటకుండ తన యాజక ధర్మము జరిగించు నిమిత్తమై నన్ను నా భార్యను, నా సంతానమును ప్రత్యేక పరుచుకొనిన నా ప్రభువుకు నేను వందనస్థుడనైయున్నాను.

దేవుడు మాకు నలుగురు కుమారులను, ముగ్గురు కుమార్తెలను బహుమానముగా అనుగ్రహించినారు. బాల్యము నుండి బైబిలు పఠనమందును, వాక్యధ్యానమందును, నిరంతర ప్రార్థనలయందును వారిని పెంచియున్నాను. ఉదయ, సాయంకాలములందు కుటుంబ ప్రార్థనల ద్వారా దేవుని ప్రేమించి, ఆయనను సేవించుటకొరకు శుద్ధ హృదయులై జీవించునట్లును మేము పాటుపడియున్నాము. దైవ భక్తి యందు నాటినాము. ప్రభువే వారికి నీరు పోసి పోషించి పెద్దచేసి యున్నాడు. బాల్యమందు కలుగు ప్రతి అపాయము నుండి తప్పించి వారిని కాపాడియున్నారు.

నా ముగ్గురు కుమారుల యౌవ్వన ప్రాయములోనికి వచ్చినప్పుడు నేను నా భార్య వారి పట్ల దేవుని చిత్తము ఏ విధముగా వున్నదో నని కనిపెట్టి ప్రార్థించినప్పుడు వారిని సేవకు ఏర్పరచుకొనినట్లు నేను దర్శనములో చూచియున్నాను.

<u>నా పెద్ద కుమారుడు జి.దేవ ప్రకాశ్</u> యౌవన ప్రాయంలోనే దేవుడు దర్శించి తన సేవ కొరకు ప్రత్యేకించుకొనినందున దేవుని పిలుపును అందుకొని 1986 వ సం॥లో రూ 60/- కి ఒక ఇల్లు అద్దెకు తీసుకొని భార్యా ముగ్గురు పిల్లలతో <u>అగనంపూడి కోలనీ</u>లో సేవను ప్రారంభించినాడు. అనేక మంది అన్యజనుల మధ్య ఆ యౌవనుస్తుని బలపరచి అనేక ఆత్మలు రక్షణ పొంది పరిశుద్ధాత్మ పొంది బాప్తిస్మము పొందుట వలన అగనంపూడిలో ఒక సంఘమును దేవుడు స్థాపించినాడు. ఆ సంఘము దిన దినము అభివృద్ధి పొందుచు రక్షణ పొందిన విశ్వాసులు కాపరితో సేవలో ఏకీభవించి చుట్టు ప్రక్కల ప్రాంతాలకి వెళ్ళి సువార్తను ప్రకటించబడడము వలన అగనంపూడిలోనే కాక నాగులాపల్లి,అక్కిరెడ్డి పాలెంలో అనేక ఆత్మలు రక్షించబడినందున అక్కడ కూడా సంఘములు స్థాపించుట జరిగినది.

<u>నా రెండవ కుమారుడు జి.శామ్యూల్</u>ను యౌవన ప్రాయములోనే దేవుడు దర్శించి తన సేవ కొరకు ప్రత్యేకించుకొనినందున అసిస్టెంట్‌గా పెట్టుకొని నా దగ్గరే ఉంచాలని ఆశపడినాను. కాని దేవుని పిలుపును అందుకొని ఆరిలోవ ప్రాంతమునకు వెళ్ళమని దేవుని ప్రేరేపణను బట్టి 1989 సం॥లో ఆరిలోవ ప్రాంతమునకు వెళ్ళడము జరిగింది. భార్యా ఇద్దరు పిల్లలతో అనేక మంది అన్యజనుల మధ్యలో సేవను ప్రారంభించినారు. దేవుడు ఆ యౌవనస్తుని బలపరచి అనేక ఆత్మలు రక్షణ పొంది, పరిశుద్ధాత్మ పొంది, బాప్తిస్మము పొందుట వలన ఆరిలోవలో ఒక సంఘమును దేవుడు స్థాపించినాడు ఆ సంఘము దిన దినము అభివృద్ధి పొందుచు రక్షణ పొందిన విశ్వాసులు కాపరితో సేవలో ఏకీభవించి చుట్టు ప్రక్కల ప్రాంతములకు వెళ్ళి సువార్తను ప్రకటించడము వలన ఆరిలోవలోనే కాక గోల్డ్ స్పాట్ కోలనీ,కొబ్బరితోట ప్రాంతములో అనేక ఆత్మలు రక్షించబడినందున అక్కడ కూడా సంఘములు స్థాపించుట జరిగినది.

<u>నా మూడవ కుమారుడు జి.దానియేలు</u> కూడా దేవుని సేవ కొరకు ప్రత్యేకించుకొనినాడు. అతడు వివాహము చేయబడి ఇద్దరు పిల్లలతో ప్రస్తుతము సీలేరులో దేవుని సేవ చేయుచున్నాడు.

<u>నా భార్య కృపమ్మ</u> దేవుడు నాకు అనుగ్రహించిన గొప్ప వరం సుగుణవతియైన భార్య. సామె॥31లో సమస్త సద్గుణములు ఆమెలో వున్నవి. ఆమె దేవుని సేవలో తటస్థించి శ్రమలకు, దెబ్బలకు, హింసలకు, ఆకలిదప్పులకు నా కంటే ధైర్యముగా నిలిచినది. నాతో పాటు మైళకొలది కాలినడకను పిల్లలను ఎత్తుకొని నడిచింది. తన ఏడుగురు పిల్లలను క్రమశిక్షణలోను, దైవభక్తిలోను పెంచి నలుగురు కుమారులను దేవుని సేవకులుగా వారి జీవితాలను మలచిన ఆదర్శ నారి కృపమ్మ. అనేక ప్రాంతములలో కాలినడకను, మండుటెండల్లో కారుచీకటిలో ధైర్యముగా ముందంజవేసిన క్రొత్త దెబోరా కృపమ్మ. దైవజనుల సౌకర్యముకొరకు ఒక బానిస వలె సేవ చేసిన కీర్తి ఆమెదే, నాజీవిత సహచరణియై సుఖ దు:ఖములలో సమభాగము వహించి కుటుంబ బాధ్యతలను వహించిన సాటియైన ఇల్లాలు. అంతేకాక నేను రక్షణ పొందుటకు సేవకు వచ్చుటకు మూల కారకురాలు నా భార్య కృపమ్మ. నాకు సహకారిగా ఆదరణగా వున్న నా భార్య ఒక దినము ప్రభువు పిలుపును అందుకొని నా కంటే ముందుగా <u>1992 అక్టోబర్ 19 న దేవుని సన్నిధికి</u> చేరినదని వ్రాయుటకు ఎంతో చింతించుచున్నాను. అప్పటికి నా నాలుగవ కుమారుని వయస్సు 15 సం॥లు ముగ్గురు కుమరులకు వివాహము చేయబడి ఎవరి సేవలను వారు జరిగించుకొనుట చేత చిన్న వయస్సులోనే ఉన్న నా కుమారుని కొరకు నేను ఎంతో బాధపడి ప్రార్థించినాను. యౌవన ప్రాయములోనే ప్రభువు అతనిని దర్శించుటను బట్టి తన చదువును విడిచి బైబిల్ కళాశాలలో తర్ఫీదు కొరకు చేరాడు.

1993 వ.సం॥ డిశంబర్ నెలలో ప్రతి రోజు ప్రతి గ్రామములలో సువార్తను ప్రకటించి కూటములు ఏర్పాటు చేసెడివాడను. డిశంబరు 20 వ తారీకున సువార్త కూటము నుండి 11 గం॥కి నేను ఇంటికి వచ్చియున్నాను. ఇంటికి వచ్చిన వెంటనే నా ఒళ్ళు అంతా చెమటలు పట్టి గుండె నొప్పి వచ్చి స్పృహ తప్పి పడిపోయాను. ఆ సమయములో ఇంట్లో మా చిన్న కుమారుడు చిన్న కుమార్తె మాత్రమే వున్నారు. వారు ఎంతో భయపడి కంగారు పడి, మా ఇంటి దగ్గర వున్న విశ్వాసులను పిలిచి నా కమారులకు కబుర్లు పంపించినారు. కబురు అందిన వెంటనే వారు భయపడి రాత్రి 2 గం॥ ల సమయములో ఇంటికి వచ్చినారు. ఈ విషయమును తెలుసుకొని నా రెండవ కుమార్తె, అల్లుడు,జాన్ గారు, మరియమ్మ గారు కూడా వచ్చినారు. వారు అందరు ఏడ్చుచు నాకొరకు ప్రార్థించినారు. ఆ సమయములో నాకు కంటి చూపు, నోటి మాట లేని స్థితిలో వుండినాను. దాదాపు 2 గం॥ సమయములో పైనుండి ఒక ప్రవహించుచున్న నీరు నా దగ్గరకు వచ్చి నా నుదిటిని తాకింది. వెంటనే నా కన్నులు తెరచి చూడగా అందరు నా మంచము చుట్టు వుండి ఏడ్చుచు ప్రార్థించుట చూచితిని. ఆశ్చర్యకరుడైన దేవుడు నన్ను ముట్టి లేవనెత్తినాడు. ఆ సమయములో అక్కడ వున్న వారందరు నన్ను డాక్టర్ దగ్గరకు వెళ్ళి చూపించుకోమని పలు విధములుగా నచ్చ చెప్పినారు. కాని నేను డాక్టర్ దగ్గరకు వెళుటకు ఏ మాత్రమును ఇష్టపడలేదు. ఎందుచేతనంటే డాక్టర్ దగ్గరకు వెళితే మాట్లాడకూడదని చెప్పుతారు. మాట్లాడకుండా వుండాలంటే అది అసాధ్యమైన పని గనుక దేవుడు తన సేవ కొరకు నన్ను వుంచితే వుంచుతాడు. లేకపోతే తీసుకుంటాడు. అంతే తప్ప నేను డాక్టరు గ్గరకు వెళ్ళనని చెప్పాను. అప్పటి నుండి ఇప్పటి వరకు మరలా అటువంటి బలహీనత రాకుండా దేవుడు తన కృపలో భద్రపరిచి తన సేవలో వాడుకుంటున్నందుకునేను నా దేవునికి లెక్కలేని కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

ప్రభువు కృపను బట్టి నా ముగ్గురు కుమార్తెలకు వివాహములుచేయబడినవి. అనేకులు నా రక్షణ సాక్ష్యమును నా అనుభవములను తెలిసికొనుటకు ఆశపడుట వలనను ప్రభువు నాకు ఇచ్చిన ప్రేరేపణను బట్టి నా జీవిత చరిత్రను విపులముగా వ్రాసి ఆంధ్ర క్రైస్తవుల ముందు వుంచుచున్నాను.

అన్న వస్త్రములున్నా లేకున్నా ఎండా, వానలు చూడక పదుగురు తోడున్నా లేకపోయినా ప్రభువు సేవార్థమై ఆటంకాలను త్రోసివేసికుంటూ ముందుకు సాగి వెళ్ళుచున్నాను.

నన్ను ఎన్నిక చేయక మరచిపోయి నప్పుడు దూషించి తృణీకరించినపుడు ఆనందించాను.

పాపాల్ని,సుఖభోగాలను, బుద్ధిహీనతను, శరీర శ్రమలను ఎదిరించి వాటికి లొంగక నా ప్రభువును వెంబడించుచున్నాను.

నా మంచిని చెడుకు మార్చి నా ఆశయాలను నిరాశపరచి నా ఇష్టమును నష్టపరచి నా ప్రేమను విడువక జీవించుటే నా జీవితానికి గురిగా పెట్టుకొనియున్నాను.

ఆత్మ స్తుతి చేసికొనుట మనుష్యుల మెప్పు నాశింపక ఉన్నతాధర్మములను గురిగా పెట్టుకొని నిర్దోషత్వము కొరకు ప్రయాసపడుచున్నాను.

భక్తుని వాక్యములు నా జీవితానికి మాదిరిగా పెట్టుకొని జీవించుచున్నాను.

**ముగింపు :** మంచి పోరాటము పోరాడి, వేలాది మందికి ఆశీర్వాదకరముగా జీవించిన ఒక గొప్ప సేవకుడు. ఇంత గొప్ప సేవకుని సాక్ష్యాన్ని వేలాదిమందికి చెప్పి, అనేకులకు మరోసారి మండింపజేయుటకు అవకాశము కల్పించిన వారి కనిష్ట కుమారుని కుటుంబానికి వందనస్థులం.




పాస్టర్.జి.మోజస్ డేవిడ్
ఫెయిత్ హోమ్ చర్చ్
(కృపా నిలయం)
కోరమండల్ గేట్ దగ్గర, మల్కాపురం(పోస్టు),
విశాఖపట్నం-11. సెల్: 9705504406

డేవిడ్ గారి సాక్ష్యము అనేకులను కదిలింపజేసింది - వారి పిల్లలు అదే మార్గములో కొనసాగుతున్నారు. మరి మీ సాక్ష్యం ?

0891-2752027
8978943535
జె.సి హోమ్ వారి
BETHEL STUDIO
బేతేల్ ఫోటో స్టూడియో
- జెరాక్స్
- లేమినేషన్
- కలర్ ప్రింట్స్
- నెట్
అన్ని రకాల రీచార్జ్‌లు చేయబడును
A.K.C. Colony, Malkapuram Police Station Backside, Malkapuram, VSP.

## ఈ పత్రిక అభివృద్ధికై ప్రార్థించండి- సహకరించండి

ఈ పత్రికను మీ బంధువులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు పరిచయం చేయండి.

ఈ పత్రికకు మీరు చెల్లించే 200 రూ॥లు చందాగా కాక జె.సి.హోమ్ లో అనాధ పిల్లల పోషణార్థమై డొనేషన్‌గా చెల్లించండి. అలాగే రెన్యువల్ చేయించుకోవలసిన వారు చేయించుకొండి.

## ఆర్. సి. యఫ్. బెస్ట్‌విషెస్

మీ కుటుంబీకులకు
స్నేహితులకు
శ్రేయోభిలాషులకు
పుట్టిన రోజు
పెండ్లిరోజు
వార్షికోత్సవం
పదవీ విరమణ
విదేశీయానం
ఇంకా ఇతర
శుభాకాంక్షలను
ఆర్. సి. యఫ్. బెస్ట్ విషెస్
ద్వారా తెలియజేయండి
వివరములకు
సెల్: 9396235152, 8519929111, 222

ఇప్పుడు మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక
ప్రేయర్ టవర్
మనుష్యులకు అసాధ్యమైనది కలదు. కాని ప్రార్థనకు అసాధ్యమైనది ఉండదు.
ప్రార్థనా అవసరత ఏదైనా సరే.....
మీ పిల్లలకు జ్ఞానం, చదువుకొరకు
ఆధ్యాత్మిక అవసరాల కొరకు
ఉద్యోగాల కొరకు
వ్యాపారభివృద్ధి కొరకు
కోర్టు కేసులు విడుదల కొరకు
పిల్లలను పొందుకొనుట కొరకు
అప్పుల సమస్యల విడుదల కొరకు
రావలసిన ధన లావాదేవీల కొరకు
అనారోగ్యం నుండి విడుదల, స్వస్థతల కొరకు
సువార్త మరియు సేవా పరిచర్య అభివృద్ధి కొరకు
ఈ స్థలమందు చేయబడు ప్రార్థనవైపు ఆయన కన్నులు నిలిచియుండును.
ప్రార్థనా మరియు కౌన్సిలింగ్ కొరకు!
9396235152, 0891-2752027

## కావలెను

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" పత్రిక ఆఫీస్‌లో పనిచేయుటకు పార్ట్‌టైమ్ & ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి-యువకులు కావలెను. ఆశక్తి గలవారు సంప్రదించండి.
9396235152

సువార్త సాధనం(సరికొత్త పద్ధతిలో)
7 గం॥బ్యాకప్ వచ్చే మెగా సౌండ్ సిస్టమ్
సేవకులకు అందుబాటులో సువార్త సాధనం.
ఒక సారి చార్జింగ్ పెడితే సునాయాసంగా 7గం॥లు వినియోగించుకోగలిగే విధంగా రూపొందించబడినదే ఈ మెగా సౌండ్ సిస్టమ్.
దీని ప్రత్యేకతలు
- ఒక కార్డ్ లెస్ మైక్ సెట్ ఉచితం
- మెమొరి కార్డ్ & పెన్ డ్రైవ్ ప్లేయర్
- లాప్ టాప్ ఇన్‌పుట్
- 2 వైర్ మైక్స్
- ఒకే సారి మూడు మైకులు వాడుకోవచ్చు
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు

సెల్: 9542786220,9290601084

నిశ్చయముగా నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు.. కీర్తన 128:2

RAJ SOUNDS MIC & LIGHTING
బ్రదర్. డేవిడ్ రాజు
Cell : 9948855577
9618855577
Kanithi Road,Near Gowthami Hospital,
Gajuwaka, Visakhapatnam-530026

## రిపోర్టర్స్ కావలెను

మీ ప్రాంతాలలో జరిగే క్రైస్తవ సభలు,సమావేశాలు మరియు క్రైస్తవ సమాచారమును ఆర్.సి.యఫ్ ద్వారా క్రైస్తవ సమాజానికి తెలియజేయుటకు మండలాల వారిగా హోదాతో కూడిన "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" పత్రిక రిపోర్టర్‌గాచేరుటకు ఇప్పుడే డయల్ చేయండి.
9396235152,9542786220

RNI -AP TEL/2013/48347



## నీకిది అవసరము

### నేటి సేవాభివృద్ధికి...

ప్రభువు నందు అత్యంత ప్రియమైన సేవకులకు, సేవకురాండ్రకు క్రీస్తు ప్రేమతో వ్రాయునది ఏమనగా....

నేటి బిజి బిజి కాలములో ఎంతో విలువైన సమయాన్ని మీరెలా సద్వినియోగ పరచు కుంటున్నారు.? కాలానికి అనుగుణముగా సందర్భాన్ని బట్టి దేవుడు మనకిచ్చిన విలువైన సమయము దుర్వినియోగం చేసుకోకుండా వినియోగ పరుచుకోవడము కోసమే ఈ ఆర్టికల్.

**అవసరం** : ప్రవక్తయైన ఎలీషా అనే దైవజనుడు షూనేమియురాలు ఇంటికి వెళ్తు వస్తుండే వాడు. ఆమె ఆయనకు ఎంతో పరిచర్య. చేయుచుండెడిది. ఒక దినానా ప్రవక్త ఆమె అవసరతను గుర్తించాడు. వచ్చే యేట ఈ సమయమునకు నీకు బిడ్డ పుడతాడు అని చెప్తాడు. **1 సమూ॥ 1:17.** ఆ ప్రకారమే ఆమె బిడ్డను పొందుకుంది. గమనించారా? ఆ సేవకుడు ఆమె అవసరతను ఎలా గుర్తించాడో! మరి నీవు ఆలాగున నీ విశ్వాసుల అవసరతను గుర్తించగల్గి ప్రభువు పేరట ఆ లోటును పూడ్చగల్గుచున్నావా? ఇది అత్యవసరం.

**అనవసరం** : అనవసరమైన వాటి కొరకు ఆయన జీవిత కాలమంతటిలో ఏ ఒక్క సెకనును ఖర్చుచేయలేదు.

**అవసరం** : అవసరమున్న ప్రతి చోట అద్భుతాలు, ఆశ్చర్య కార్యాలు చేసి తండ్రిని మహిమపరిచాడు. ఉదా: కాళ్ళులేని వారికి కాళ్ళు, చేతులు లేని వారికి చేతులు, చనిపోయిన వారిన సైతం తిరిగి లేపాడు.

**అత్యవసరం** : అత్యవసరం అనుకున్నప్పుడు ఎంత కష్టమైనా గాని ఇష్టపడి చేసి తండ్రి చిత్తాన్ని నెరవేర్చాడు. ఉదా: 39 కొరడా దెబ్బలు తిని, సిలువలో మూడు మేకుల మధ్యవ్రేళాడాడు.

మన పితరులు అలాగే మన పెద్దలైన వారెందరో పై ప్రకారము చేసి దేవునిని మహిమ పరచి, తండ్రి చిత్తాన్ని జరిగించి ,తండ్రియైన దేవునిని సంతోషపరిచారు.

ప్రియ సేవకుడా ,సేవకురాలా, సువార్తికులారా మీరు దేనికి ప్రాధాన్యత నిస్తున్నారు. దేవుని పనికా? లేక లోకసంబంధమైన వాటికా? దేవుడు నిన్ను ఒక ప్రత్యేకమైన దృష్టితో ఒక గొప్ప ప్రణాళికతో నీపై నమ్మకముతో ,నీ ద్వారా లోకాన్ని మార్చి సమస్త ప్రజలను పరలోకము చేర్చాలనే సదుద్ధేశంతో ఏర్పాటు చేసుకున్నాడు.

అపో॥ పౌలు అయితే బ్రతుకుట క్రీస్తే చావైతే మేలే అని పలికి జీవించి యేసుక్రీస్తును పోలినడిచి నేను క్రీస్తును పోలినడుచుచున్నాను గనుక మీరు నన్ను పోలి నడవండి అని చెప్పగలిగిన ఏకైక వ్యక్తిగా నిలవగలిగాడు.

మరి మీ సంగతి ఏమిటి?

అలా చెప్పగలిగే దమ్ముందా నీకు?

కొందరు అనవసర విషయములన్ని నెత్తిన వేసుకొని అవసరమైనవి అత్యవసరమైన వాటిని కూడా మరచి లేదా ప్రక్కన పెట్టి కాలాన్ని గడిపేస్తున్నవారున్నారు. కొందరు అవసరమైన వాటిని చేస్తున్నారు. గాని అత్యవసరమైన వాటిని గుర్తించలేని స్థితిలో నుండిపోతున్నారు.

కొందరు అత్యవసరమైన వాటినే వెదుకుచూ అవసరమైన వాటిని లక్ష్యపెట్టని పరిస్థితిలో ఉంటున్నారు.

**అనవసరం** : దావీదు అనవసర విషయమైన బెత్సెబా పై దృష్టి పెట్టి తన విలువైన సాక్ష్యానికి మచ్చ తెచ్చుకొని దేవుని కోపాగ్నికి గురయ్యాడు.

**అవసరము** : దావీదు యుద్ధమునకు వెళ్ళి యుద్ధము చేయవలసిన అవసరముంది కాని ఆ యుద్ధమునకు వెళ్ళలేదు. వేళ్ళకయే పాపములో పడిపోయాడు .

**అత్యవసరం** : పతనానికి దిగజారిపోయాక అత్యవసరం కనుక తప్పని పరిస్థితుల్లో ఆయన పాదాలు పట్టుకొని, పరుపులు తేలిపోవునంతగా కన్నీరు కార్చి పశ్చాత్తాప్తుడై ఏడ్చి మరలా దేవుని దయను పొందుకున్నాడు.

అదే విధముగా ప్రియ సేవకుడా,



సేవకురాలా, సువార్తికులారా మీరు కూడా యుద్ధములో(దేవుని పనిలో) ఉండాల్సిన సమయములో యుద్ధభూమిలో అనగా సువార్త పనిలో సంఘ పనిలో(బాధ్యతతో) ఉండాల్సిన సమయములో ఉండి బాధ్యతగా వ్యవహరిస్తేనే ఫలభరితమైన పరిచర్య చేసి ప్రభువు చిత్తాను సారమైన ఆశీర్వాదాలకు పాత్రులవుతారు. కావున "ప్రతి మనుష్యుడు తనను తాను పరీక్షించుకొన వలెను" **- 1 కొరింథి॥ 11:28** అన్న ప్రకారము నిన్ను నీవు పరీక్షించుకొని అత్యవసరమైన దానికి ప్రాధ్యాన్యతనిచ్చి, అవసరమైన దానిని గుర్తించి, అనవసరమైన వాటిని విసర్జించి ముందుకు సాగగలిగితే యేసు పలికినట్లు నా కన్నా మీరు గొప్ప కార్యములు చేయుదురు అన్నట్లు మీరు ఆ కోవకు చెందిన వారిగా సంఘములోను, సమాజములోను ఆయనకు భూదిగంతముల వరకు సాక్షులై సమృద్ధిగా జీవించుదురు గాక. ఆమేన్!

అట్టి కృపను దేవుడు మీకు అనుగ్రహించును గాక !!

**Real Christian Family**

**Head Office:**
# 8-11-23,
Beside Latha Hospital,
Old Gajuwaka,vsp-26.AP.
rcf2011mnm@gmail.com

**Branch Office:**
PO.Box No:1130,
Malkapuram
A.K.C.colony,Church Road,
Visakhapatnam -11

ఆరాధన వేళలు
ఆదివారం
ఉదయం 7 గం॥లకు - సండేస్కూల్
ఉదయం 8 గం॥లకు - ఆరాధన
సాయంత్రం 5 గం॥లకు యవ్వనస్తుల కూడిక
శుక్రవారం
ఉదయం 10 గం॥లకు స్త్రీల ఉపవాస ప్రార్థన,
ప్రతి నెలా మొదటి ఆదివారం
ప్రభురాత్రి భోజన కార్యక్రమము.
ప్రతి నెలా ఆఖరి రోజు రాత్రి 9 గం॥లకు
ఆల్‌నైట్ ప్రేయర్
బేతేల్ ప్రేయర్ మందిర్
సంఘ కాపరి: పాస్టర్.జీవన్
సెల్:9396235152



ఇల్లు అమ్మబడును



100 గజాల స్థలములో డబుల్ పోర్షన్ గల అందమైన, అన్ని సదుపాయాలు, అన్ని సౌకర్యాలు కలిగిన సువిశాల ఇల్లు.
అడ్రస్ : మల్కాపురం మెయిన్ రోడ్డు ప్రక్కన క్రిష్ణ వైన్స్ వెనుక ,శెట్టి బలిజ వీధి.
వివరాలకు :
8977428826, 9885211148

మీకు చదువు విషయంలో ఏ అర్హత లేకపోయిన 7 సం॥ల సేవా అనుభవం కలిగిఉంటే మాయొద్ద B.Th sp ని 12 సం॥ల సేవా అనుభవం కలిగినచో B.D. spని మీఇంటి వద్దనుండే చదువుకొని సర్టిఫికేట్ సంపాదించుకొనండి
ఉద్యోగస్తులకు సుభవార్త కరెస్పాండెన్స్ కోర్స్ ద్వారా మీరు మీ ఇంటి వద్దనుండే వాక్యములోనున్న నిరూపించబడి నిర్ధారణచేయబడిన సత్యములను నేర్చుకొనుటతోపాటుగా బైబిల్ డిగ్రీలను కూడ సంపాదించుకొనవచ్చును
అంతర్జాతీయ విలువలతోకూడిన యూనివర్సిటీ వారి ఆమోదపు సర్టిఫికేట్‌ను పొందుకొనగలరు

| Our Specialization Courses | ప్రతీ కోర్స్‌లోను మా పరిశోధనలు | క్లాసస్ జరుగు పద్ధతులు |
|---|---|---|
| 1. Bachelor of Theology | 1. బైబిల్ లో సమస్యాత్మక విషయాలపై | 1. కరెస్పాండెన్స్ కోర్స్ లు |
| 2. Bachelor of Divinity | 2. డినామినేషన్స్ సిద్ధాంతాలపై | 2. కాలేజ్‌లో రెగ్యులర్ తరగతులు |
| 3. Mastor of Divinity | 3. తప్పుడు సిద్ధాంతాల ప్రమాదాలపై | 3. వారమునకు ఒక్క రోజు తరగతులు |
| 4. Mastor of Theology | 4. నూతనముగా కనిపెట్టే మర్మాలపై | |
| 5. Biblical Ph.D | | |

అన్ని కోర్స్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి
వాక్యములోనున్న సత్యాల పరిశోధనలో రాజీపడని, రాజీలేని బోధలకొరకు ఆశక్తి గలవారు మా ఫోన్ నెంబర్లద్వారా మమ్ములను వెంటనే సంప్రదించండి



Dr.K.Raju
DIRECTOR
BIBLE DOCTRINES RESEARCH COLLEGE
Regd No: 106/2011
Affiliated by UNITED THEOLOGICAL RESEARCH UNIVERSITY, – Hyderabad,
UTRU has approved an accredited by International Christian Education Association - USA
Contact us:7794944197, 9505526710, New Karasa Main Road, Visakhapatnam, A.P. INDIA

**సేవకుడు సరిగా పనిచేసినప్పుడు - సేవకునికి మించినవాడు మరొకడుండడు.**

*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*
*printing : SRI NEW TEC PRINT NEEDS.*